# వరంగల్ కిట్స్‌లో జాతీయ స్థాయి కౌశల్ మహోత్సవ్

**● మెగా జాబ్ మేళాలో పాల్గొన్న 101 ప్రముఖ కంపెనీలు ● 6 వేల మంది రిజిస్ట్రేషన్,వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు ● భారీగా తరలివచ్చిన నిరుద్యోగులు ● నైపుణ్య శిక్షణతో ఉజ్వల భవిష్యత్ ● స్కిల్ ఇండియా జాబ్ మేళా తో కెరీర్‌కు సరైన బాట ● అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి ● స్కిల్ ఇండియా మిషన్ డైరెక్టర్ కపిలవాయి దిలీప్ కుమార్**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణాలో యువతకు ఉపాధి,నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ప్రోత్సహిం చేందుకు స్కిల్ ఇండియా మిషన్ ఎంతో దోహపడుతుందని మాజీ ఎమ్మెల్సీ,స్కిల్ ఇండియా తెలంగాణ డైరెక్టర్ కపిలవాయి దిలీప్ కుమార్ పేర్కొన్నారు.దీని ద్వారా రాష్ట్రంలో అనేక జాబ్ మేళాలు,శిక్షణ కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.వరంగల్ లోని కాకతీయ ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) కళాశాల ప్రాంగణంలో...ప్రభుత్వం,లక్ష్యం ఛారిటబుల్ సొసైటీ,కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కౌశల్ మహోత్సవ్ మెగా జాబ్ మేళా,స్కిల్,లోన్ మేళా నిర్వహించారు.ఈ మెగా జాబ్ మేళాలో 101 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా,6,000 మంది నమోదు చేసుకున్నారు.వారిలో 1,000 మందికి పైగా అభ్యర్థులు వివిధ సంస్థల ద్వారా ఉద్యోగాల కోసం షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు.కౌశల్ భారత్/వికసిత్ భారత్' కార్యక్రమాల్లో భాగంగా జాబ్ మేళా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సుప్రీత్ సింగ్,వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్,ప్రొఫె సర్ కె.అశోక్ రెడ్డి,హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ.. లక్ష్యం ఛారిటబుల్ సొసైటీ ద్వారా యువతకు ఉద్యోగాలు మాత్రమే కాకుండా నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు,సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నట్లు తెలిపారు.ప్రతి అభ్యర్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పరిశ్రమలు ప్రతిభావంతులైన యువతను ప్రోత్స హించాలని సూచించారు.జాబ్ మేళా వచ్చిన కంపెనీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ సీపీ సుప్రీత్ సింగ్ మాట్లా డుతూ పోటీ ప్రపంచంలో ఏ ఉద్యోగం సాధించాలన్నా నైపుణ్యాలు అత్యంత అవసరమన్నారు.వరంగల్ నగరం నుంచి ప్రతి సంవత్సరం వేలాది మంది విద్యార్థులు బయటకు వస్తున్నారని,వారిలో చాలామందికి పరిశ్రమలకు సంబంధించిన నైపుణ్యాలు ఇంకా అవసరమవుతున్నాయని పేర్కొన్నారు.జాబ్,స్కిల్,లోన్ మేళా నిర్వహించిన దిలీప్ కుమార్ ను సీపీ అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ...నైపుణ్యాలను వేడుకగా జరుపుకోవడం,యువతను సాధి కారతతో తీర్చిదిద్దడం,ఉజ్వల భవిష్యత్తును నిర్మించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమ







న్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ విద్యను ఉద్యోగాలతో అనుసంధా నించే వేదికగా ఈ జాబ్ మేళా నిలుస్తుంద న్నారు.యువత మాదకద్రవ్యాలు,గంజాయి,సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ సరికొత్త సాంకేతికతలను ఆస్వాదించి,మెరుగైన ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాని కోరారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత మంచి పరిజ్ఞానంతో పాటు నైపుణ్య ఆధారిత డిగ్రీని పొందాలని సూచించారు.అంకితభావంతో పనిచేసే స్వీయ ప్రేరణే విజయానికి కీలకం అన్నారు.హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ బాబు మాట్లాడుతూ...నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థులను సాంకేతికంగా ఉన్నతులుగా,నైతికంగా బలమైన వారిగా తీర్చిదిద్దడానికి వరంగల్ కిట్స్ కృషి చేస్తుందని తెలిపారు.తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ,మాజీ ఎంపీ ప్రొఫె సర్ సీతారాం నాయక్,ఉస్మానియా విశ్వవి ద్యాలయం మాజీ లా డీన్,ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడారు.దేశానికి యువతే అతిపెద్ద సంపద అని అన్నారు.ఉపాధి ద్వారా ఆత్మవిశ్వాసం,గౌరవం పెరుగుతాయని,దేశ అభివృద్ధికి అది కీలకమని పేర్కొన్నారు.ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.తెలంగాణ ఎన్ఐసీడీసీ ఎంగేజ్ మెంట్ అధికారి ప్రశాంత్,ప్రాంతీయ సంచాలకులు రవి,రిటైర్డ్ ప్రొఫెసర్ కురాపాటి వెంకటనారాయణ,మాజీ ఎంపీ సీతారాంనాయక్,ఓయూ మాజీ లా డీన్ గాలి వినోద్ కుమార్,యుబీఐ చీఫ్ మేనేజర్ చంద్రశేఖర్, అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి.రమేష్ రెడ్డి, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్,పీఆర్,డాక్టర్ డి. ప్రభాకరాచారి జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలోని టీఓఎంసీఓఎం ప్రతినిధులు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం చంద్రశేఖర్,బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రావు పద్మ,బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి,కిట్స్ రిజిస్ట్రార్ కోమల్ రెడ్డి,కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అరవింద్,తో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు,విద్యావేత్తలు,పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా గాజే వేణుగోపాల్,కార్యదర్శి గా పాలకుర్తి సదానందం

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** టీఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశం టీయన్జీఓస్ భవన్ లో జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా కేంద్ర సంఘ సహ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,విచ్చేసి రామ్ కిషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఈనెల 30వ తేదీన పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా ఏర్పడుతున్న జిల్లా అధ్యక్షులు ప్రస్తుతం జిల్లా కార్యదర్శిగా ఉన్నటువంటి గాజే వేణుగోపాల్ ను జిల్లా అధ్యక్షులుగా,అలాగే కార్యదర్శిగా పాలకుర్తి సదానందం ను,కోశాధికారి గా కిరణ్ కుమార్ ను నియమించినట్లు రామ్ కిషన్ తెలిపారు.నూతన జిల్లా అధ్యక్షులు గాజ వేణుగోపాల్ పశుసంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు,సంఘంలో 22 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేస్తూ ప్రస్తుతం టీఎన్జీవో జిల్లా కార్యదర్శిగా గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శిగా టీఎన్జీవో వెటర్నరీ ఫో రం రాష్ట్ర అధ్యక్షులుగా,కోశాధికారిగా సహాయ కార్యదర్శిగా







అనేక పదవులు చేపట్టి సంఘం యొక్క అభ్యున్నతికి కృషి చేయడం వల్ల ఈ పదవి లభించింది.ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో అధ్యక్షులు గా నియమించిన కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్ఎం ముజీబ్ హుస్సేన్,సహాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,సహకరించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్ కిషన్,హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్,కేంద్ర సంఘ నాయకులు రాము నాయక్,వేముల వెంకటేశ్వర్లు లకు ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు సంఘ శ్రేయస్సు కోసం పాటుపడుతూ,జిల్లా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రంగా సంఘం ద్వారా కృషి చేస్తానని వారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలకుర్తి సదానందం కోశాధికారి కిరణ్ కుమార్,సిటీ అధ్యక్షులు శంకేసి రాజేష్,జిల్లా కార్యవర్గం సభ్యులు వంశీధర్ బాబు,గద్దల రాజు,రమాదేవి,ఇంద్రాసిన రెడ్డి,రజినీకాంత్,శరత్,రామకృష్ణ,గణేష్,యూసఫ్,శ్రీజ్యోతి,సునీతా,పద్మ,కవిత,నాయర్,మరియు తలుక అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా నేతి. విద్యాసాగర్ జన్మదిన వేడుకలు





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 29:** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదినం సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం లో భారీ ర్యాలీ నిర్వహించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా తో సన్మానించి పుట్టిన రోజు వేడుకలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో సుంకరబోయిన నరసింహ యాదవ్ మాజీ జడ్పిటిసి కట్టంగూర్ గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుమాదా లింగస్వామినల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జట్టంగి వెంకట్ నర్సు యాదవ్,నర్సింగ్ దుర్గయ్య,బొట్టు వెంకన్న, అరూరి వెంకటేశ్వర్లు,వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ముక్కాముల శేఖర్, చెరుకు యాదగిరి,బోయపెల్లి వెంకన్న, నాగంపెల్లి శ్యామ్,నాగంపల్లి కిశోర్ ,కోట పుల్లయ్య, బోస్క ప్రసాద్,మేరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బండారు ఆనంద్, వెంకటేష్ ముదిరాజ్,మరియు నకిరేకల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంపీటీసీలు,జెడ్పీటీసీలు, సర్పంచ్ లు,వివిధ హోదా లలో ఉన్న నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు, యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తూతక్క లింగన్నపేటలో పారిశుద్ధ్య లోపం.. ప్రధాన రహదారిపైనే వర్షపు నీరు

**● పట్టించుకోని అధికారులు.. ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ● వర్షాకాలం ప్రారంభంలో అంటువ్యాధుల ముప్పు.. ఆందోళనలో గ్రామస్థులు**

**తొలి అక్షరం/ఏన్కూర్ జూన్ 29:** ఏన్కూర్ మండలం తూతక్క లింగన్నపేట గ్రామంలో పారిశుద్ధ్య లోపం తీవ్రంగా కనిపిస్తోంది. గ్రామంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, నిల్వ నీటిని తొలగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సమస్య రోజురోజుకూ మరింత తీవ్రమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో రహదారిపై నిలిచిన మురుగు నీరు దోమల వ్యాప్తికి అనుకూలంగా మారి, డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు ఈ పరిస్థితుల వల్ల ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు.ప్రధాన రహదారిపై నీరు నిల్వ ఉండటంతో ద్విచక్ర వాహనదారులు జారి పడే ప్రమాదం నెలకొంది. పాదచారులు కూడా మురుగు నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గ్రామానికి వచ్చే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిల్వ నీటిని వెంటనే తొలగించి, డ్రైనేజీ



వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలను అంటువ్యాధుల బారిన పడకుండా కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి అర్హుడు ఓటు హక్కును కాపాడుకోవాలి

**● మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 29:** ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలని మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సవరణ ప్రక్రియను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పక్షపాతం లేకుండా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి, తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించేలా సహకరించాలని ఆయన సూచించారు. ఒకవేళ పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా ఆలస్యం చేయకుండా సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి వెంటనే సరిదిద్దుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షించబడినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని, అందరూ ఈ ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు.

